**Series ΣHEFG/C** **Set-4**

प्रश्न-पत्र कोड
Q.P. Code **7**

रोल नं.
Roll No.

परीक्षार्थी प्रश्न-पत्र कोड को उत्तर-पुस्तिका के मुख-पृष्ठ पर अवश्य लिखें।
Candidates must write the Q.P. Code on the title page of the answer-book.

# తెలుగు

# TELUGU

*సమయం : **3** గంటలు* *మొత్తం మార్కులు : **80***

*Time allowed : **3** hours* *Maximum Marks : **80***

- ఈ ప్రశ్న పత్రంలో అచ్చు వేసిన **10** పుటలు ఉన్నాయో లేదో చూడండి.
- విద్యార్థి ప్రశ్న పత్రంలో కుడివైపు ఇచ్చిన కోడ్ సంఖ్యను సమాధాన పత్రంలోని ముఖ పత్రంలో ఉండాలి.
- **14** ప్రశ్నలు ఉన్నది లేనిది పరిశీలించండి.
- **సమాధానాలను రాయడానికి ముందు ప్రశ్నావళి పత్రంలోని వరుసంఖ్యను రాయండి.**
- ఈ ప్రశ్నావళి పత్రాన్ని చదవడానికి 15 నిమిషాలు కేటాయించడం జరిగింది. ప్రశ్నావళి పత్రాన్ని ఉదయం 10.15 ని ఇవ్వబడుతుంది. 10.15 నుండి 10.30 వరకు విద్యార్థులు ప్రశ్నావళి పత్రాన్ని మాత్రమే చదవాలి. ఈ కాలంలో సమాధాన పత్రంలో ఏమీ రాయకూడదు.
- Please check that this question paper contains **10** printed pages.
- Q.P. Code given on the right hand side of the question paper should be written on the title page of the answer-book by the candidate.
- Please check that this question paper contains **14** questions.
- **Please write down the serial number of the question in the answer-book before attempting it.**
- 15 minute time has been allotted to read this question paper. The question paper will be distributed at 10.15 a.m. From 10.15 a.m. to 10.30 a.m., the students will read the question paper only and will not write any answer on the answer-book during this period.

*

***General instructions :***

*(i)* *This question paper contains 4 Parts A, B, C, D. All questions are compulsory and answers are to be written in answer-book only.*

*(ii)* *Part – A has 2 questions with 4 internal multiple choice questions. Attempt all 6 questions. (12 Marks)*

*(iii)* *Part – B has 3 questions. First question has 7 internal multiple choice questions and second question has 7 internal multiple choice questions. Attempt any 6 questions. There is no choice in third question, you must attempt it. (17 Marks)*

*(iv)* *Part – C has 1 question with 4 internal choice questions. Attempt any one question. (6 Marks)*

*(v)* *Part – D has 8 questions with internal choice questions. Attempt all questions as per instructions. (45 Marks)*

*(vi)* *Read the instructions given in the main question before writing the answer.*

**సాధారణ సూచనలు:**

i. ఈ ప్రశ్నపత్రం ఎ, బి, సి, డి అనే 4 విభాగాలను కలిగి ఉంది. అన్ని విభాగాల ప్రశ్నలకు సమాధానాలు రాయాలి.

ii. ఎ విభాగంలో ఒక ప్రధాన ప్రశ్నలో ఆరు బహుళైచ్ఛిక అంతర్గత ప్రశ్నలు ఉంటాయి. అన్ని ప్రశ్నలకు సరైన సమాధానాలను గుర్తించాలి.

iii. బి విభాగంలో మూడు అంతర్గత ప్రశ్నలలో మొదటి ప్రధాన మరియు రెండవ ప్రధాన ప్రశ్నలలో ఏడు బహుళైచ్ఛిక అంతర్గత ప్రశ్నలు ఉంటాయి. ఆరేసి ప్రశ్నలకు సరైన సమాధానాలను గుర్తించాలి. మూడవ ప్రధాన ప్రశ్నకు తప్పని సరిగా సమాధానం రాయాలి.

iv. సి విభాగంలో ఒక ప్రధాన ప్రశ్నలో నాలుగు అంతర్గత ప్రశ్నలు ఉంటాయి. ఒక ప్రశ్నకు సమాధానం రాయాలి.

v. డి విభాగంలో ఎనిమిది ప్రధాన ప్రశ్నలలో పద్దెనిమిది అంతర్గత ప్రశ్నలు ఉంటాయి. సూచనలను అనుసరించి వీటికి సమాధానాలను రాయాలి.

vi. సమాధానం రాసే ముందు ప్రధాన ప్రశ్నలో ఇచ్చిన చూచనలను చదవండి.

# PART – A

1) కింది గద్యాంశాలను చదివి ఏదైనా ఒకటి ఎన్నుకొని అడిగిన ప్రశ్నలకు సరైన సమాధానాలు రాయండి? *6×1=6*

అ] "అత్యంత ప్రాచీనమైన కథల్ని వివరించేది పురాణం" అని స్థూలంగా నిర్వచించవచ్చు. పురాణానికి పంచ లక్షణాలు ఉండాలని అమర సింహుడు పేర్కొన్నాడు. అవి – సర్గ, ప్రతిసర్గ, వంశం, మన్వంతరం, వంశాను చరితం. సర్గ అనేది – ఈ బ్రహ్మాండ ఆవిర్భావం, తదనంతర విశేషాలు తెలుపుతుంది. ప్రతిసర్గ అనేది కల్పాంతంలో జరిగే పునఃసృష్టి గురించి వివరిస్తుంది. వంశం అనేది రాక్షసుల, దేవతల, మహర్షుల వంశకర్తల గురించి వర్ణిస్తుంది. మన్వంతరం అనేది పద్నాలుగు మంది మనువుల పుట్టుకను, వారి పరిపాలనా విశేషాలను వివరిస్తుంది. వంశాను చరితం అనేది సూర్య చంద్ర వంశాలలో జన్మించిన రాజుల, యోధుల చరిత్రను వివరిస్తుంది.

సంస్కృతంలోని 18 పురాణాలను వ్యాసుడు రచించాడని ప్రతీతి. సంస్కృతంలో 18 ఉప పురాణాలు కూడా ఉన్నాయి. హిందూమత సంస్కృతులకు పురాణాలు పట్టుకొమ్మలు వంటివి. గరుడ, ఆగ్నేయ, నారదీయ పురాణాలు ఆనాటి విజ్ఞాన సర్వస్వాల లాంటివి. పద్మ, స్కాంద,భవిష్య, బ్రహ్మాండ పురాణాలలో తీర్థవ్రత మాహాత్మ్యాదులను ఎక్కువగా వర్ణించడం జరిగింది. బ్రహ్మాండ, వాయు పురాణాలలో చారిత్రకాంశాలు ఎక్కువ. లింగ, వామన, మార్కండేయ పురాణాలలో మత ప్రాధాన్యం ఎక్కువగా ఉంటుంది. పాల్కురికి సోమనాథుడు వీరశైవ మత ప్రబోధం కోసం భక్తి, ఆవేశం అనే రెండు లక్షణాల ప్రధానమైన బసవ పురాణాన్ని గానయోగ్యమైన ద్విపదలో రచించాడు. బసవ పురాణం, జైనపురాణ నిర్మాణ పద్ధతికి చెందిన ప్రథమాంధ్ర స్వతంత్ర దేశిపురాణమని డాక్టరు జి.వి. సుబ్రహ్మణ్యంగారి అభిప్రాయం.

ప్రశ్నలు:

**i.** అత్యంత ప్రాచీనమైన కథల్ని వివరించేది ఏది?

a)ప్రబంధం b)పురాణం c)శతకం d)నవల

**ii.** వ్యాసుడు సంస్కృతంలో ఎన్ని పురాణాలను రచించాడు?

a) 19 b) 17 c) 18 d) 16

**iii.** కింది వాటిలో పురాణ లక్షణం కానిది?

a)స్వర్గం b)ప్రతి సర్గ c)వంశం d)మన్వంతరం

**iv.** పురాణానికి పంచ లక్షణాలు ఉండాలని పేర్కొన్నది ఎవరు?

a)కాళిదాసు b)అమర సింహుడు c)వ్యాసుడు d)వాల్మీకి

**v.** హిందూమత సంస్కృతులకు పట్టుకొమ్మలుగా వేటిని చెప్పొచ్చు?

a)ప్రబంధాలు b)పురాణాలు c)శతకాలు d)నవలలు

**vi.** ఆనాటి విజ్ఞాన సర్వస్వాలని ఏఏ పురాణాలకు పేరు?

a)గరుడ b)ఆగ్నేయ c)నారదీయ d) అన్నీ

ఆ] ఒక శతాబ్దకాలం తీరాంధ్రప్రాంతాన్ని పరిపాలించిన రెడ్డిరాజులు ఆంధ్రదేశాధీస్వరులనే బిరుదు పొందారు. వీళ్ళు 1350 ప్రాంతం నుండి 1450 ప్రాంతం వరకు తెలుగు ప్రాంతాన్ని పరిపాలించారు. వీళ్ల ఏలుబడిలో ఆంధ్రత్వానికి ప్రాతినిధ్యం వచ్చింది. రెడ్డిరాజులు ఆంధ్రభాషా సాహిత్య, సంస్కృతులకు ఎనలేని సేవచేశారు. రాజులలో చాలామంది విద్యావంతులు. నీతిశాస్త్ర విశారదులు. అగ్రహారాల్ని పునరుద్ధరించి వాటిలోని విద్యా పీఠాల్ని పోషించి విద్యావ్యాప్తికి తోడ్పడ్డారు. ఆ విద్యాపీఠాలలో వేదాలు, తర్కం, వ్యాకరణం, జ్యోతిష్యం, గణితం, వైద్యశాస్త్రం, షడ్దర్శనాలు మొదలైనవి బోధించేవారు.

రాజులలో అనేకులు స్వయంగా కవులు. కుమారగిరి రెడ్డి వసంతరాజీయం అనే ఉత్తమ నాట్యశాస్త్రాన్ని రచించాడు. కాటమ వేమారెడ్డి కాళిదాసుని నాటక త్రయానికి కుమారగిరి రాజీవమనే వ్యాఖ్యానం రచించాడు. పెదకోమటి వేమారెడ్డి మహాకవి సంగీత చింతామణి, సాహిత్య చింతామణి, వీరనారాయణచరితం, సప్తశతిసారటీక, అనే వ్యాఖ్యలు రచించిన గ్రంథాలు.

సంస్కృత పాండిత్యం గడించి ఆ భాషాకవులను ఆదరించి గౌరవించి పోషించటంలో రెడ్డిరాజులు శ్రద్ధ చూపినప్పటికీ తెలుగు భాషపైన వాళ్లు ప్రత్యేక అభిమానం చూపించారు. తెలుగు కవులను ఆదరించి గౌరవించడమేకాక తమ ఆస్థాన విద్యాధికులుగా చేశారు. వీరిలో శ్రీనాథుడు శ్రేష్టుడు. దేశభాషలందు తెలుగు లెస్స అని నిర్భయంగా పలికిన మొదటికవి అతను. ఈ మహాకవి రెడ్ల ఆస్థానంలోనే కాక, విజయనగర రాజుల ఆస్థానంలో కూడా తన ప్రతిభను చూపాడు. ప్రసిద్ధ సంస్కృత కవియైన గౌఢడిండిమభట్టు కంచు ఢక్కను పగులగొట్టి తన పాండిత్య పకర్షను ప్రదర్శించి ఆంధ్రకవుల కీర్తిని దశదిశలా వ్యాపింపచేశాడు. తెలుగు భాషకు సంస్కృతంతో సమానమైన ప్రతిపత్తి కల్పించిన కవి శ్రీనాథుడు. రెండు భాషలలోను సమాన పాండిత్యమున్నదని చాటడమే నాటి కవుల లక్ష్యం.

ప్రశ్నలు:

i. రెడ్డిరాజులు ఏ భాషా సాహిత్యాలను పోషించారు?

a) తెలుగు భాషా సంస్కృతులను పోషించారు
b) తెలుగు కవులను సంస్కృత కవులను పోషించారు
c) తెలుగు, సంస్కృత సాహిత్యాలను పోషించారు
d) తెలుగు, తమిళ, కన్నడ సాహిత్యాలను పోషించారు

ii. దేశభాషలందు తెలుగు లెస్స అన్న కవి ఎవరు?

a) కాటమ వేమారెడ్డి  b) కుమారగిరి రెడ్డి  c) శ్రీనాథుడు  d) పోతన

iii. రెడ్డిరాజుల కాలంనాటి విద్యాపీఠాలలో ఏ విద్యలు నేర్పించారు?

a)వేదం, తర్కం, వ్యాకరణం, జ్యోతిష్యం, గణితం, వైద్యం, షడ్దర్శనాలు
b)ధర్మశాస్త్రం రాజనీతిశాస్త్రం, అశ్వశాస్త్రం, శస్త్రధారణ చర్యలు
c)సంగీతం, నాటకం, సాహిత్యం, చిత్రలేఖనం
d)సంస్కృతం, తెలుగు, ఇతర భాషలు

iv. ఆంధ్రకవుల కీర్తిని దశదిశలా వ్యాపింపచేసినదెవరు?

a)రెడ్డిరాజులు b)శ్రీకృష్ణదేవరాయలు c)గౌఢడిండిమభట్టు d)శ్రీనాథుడు

v. రెడ్డిరాజులు రచించిన గ్రంథాలు?

a) సంగీత చింతామణి b) సాహిత్య చింతామణి

c) వీరనారాయణచరితం d) అన్నీ

vi. వసంతరాజీయం అనే ఉత్తమ నాట్యశాస్త్రాన్ని రచించిందెవరు?

a) కుమారగిరి రెడ్డి b) కాటమ వేమారెడ్డి c)పెదకోమటి వేమారెడ్డి d) శ్రీనాథుడు

**2) కింది గద్యాంశాలను చదివి ఏదైనా ఒకటి ఎన్నుకొని అడిగిన ప్రశ్నలకు సరైన సమాధానాలు రాయండి?** *6×1=6*

**అ]** పశ్చిమ బెంగాల్లో చూడచక్కని పర్యాటక ప్రదేశం డార్జిలింగ్. ఇది ఈ రాష్ట్రంలో ఉత్తరం వైపున ఉంది. దీనికి పశ్చిమ సరిహద్దుల్లో నేపాల్ దేశముంది. హిమాలయాలు ఇక్కడ ఉండటంవల్ల చలి ఎక్కువగా ఉంటుంది. అందువల్ల ఉన్ని వస్త్రాలు లేకుండా ఉండటానికి వీలుపడదు. డార్జిలింగ్‌లో టైగర్ కొండ నుంచి మాత్రమే సూర్యోదయం కనిపిస్తుంది. తెల్లని మంచుని కప్పుకున్న పర్వతాలు ఆకాశాన్నంటుతుంటాయి. అరుణ వర్ణంతో వెచ్చని కిరణాలను ప్రసరింపజేస్తూ పర్వతాల మధ్యలో సూర్యుడు ఉదయిస్తాడు. అప్పటి ఆ సౌందర్యాన్ని చూసి అనుభవించాల్సిందేగాని మాటల్లో చెప్పటం సాధ్యంకాదు. కొండల్లో, లోయల్లో సెలయేర్ల గలగలలు మధురమైన సంగీతాన్ని వినిపిస్తుంటాయి. చల్లగా, తేటగా ప్రవహించే నీళ్లు సూర్యకిరణాలు పడి మిలమిలా మెరుస్తుంటాయి.

పశ్చిమబెంగాల్ అనగానే రవీంద్రనాథ్ ఠాగూర్, ఆయన స్థాపించిన శాంతినికేతన్ తప్పకుండా గుర్తొస్తాయి. ప్రపంచ ప్రసిద్ధి చెందిన విశ్వభారతి విశ్వవిద్యాలయం ఇక్కడే ఉంది. భారత సంప్రదాయ సంస్కృతులను ఈ విద్యాలయంలో ప్రధానంగా బోధిస్తారు.

ఠాగూర్ బెంగాలీ భాషలో గొప్పకవి. ఇతని గీతాంజలి కావ్యానికి నోబెల్ బహుమతి లభించింది. ఇది ప్రపంచ ప్రసిద్ధి చెందిన కావ్యం. మన జాతీయ గీతమైన జనగణమనను రాసింది కూడా ఠాగూరే.

వందేమాతరం అనే దేశభక్తి గేయాన్ని రచించిన బంకించంద్ర ఛటర్జీ, తన రచనా విధానంతో భారతీయ నవలా సాహిత్య యుగపురుషుడనిపించుకొన్న శరత్, చెట్లు శ్వాసిస్తాయని కనుగొన్న జగదీష్ చంద్రబోస్ ఇక్కడి వాళ్లే. బెంగాలీ భాషలో వచ్చిన భాషా సాహిత్యాలు చాలా మంది ఇతర భాషా కవులను, రచయితలను ప్రభావితం చేశాయి.

**ప్రశ్నలు:**

i. డార్జిలింగ్ సెలయేర్లు ఏమి వినిపిస్తాయి?

a) అద్భుతమైన సౌందర్యాలను b) ఉధృతంగా నీరు పారే శబ్దాన్ని

c) మధురమైన సంగీతాన్ని d) మిలమిల మెరుపులను

ii. విశ్వభారతీ విశ్వవిద్యాలయంలో ప్రధానంగా నేర్పించే విద్య ఏమిటి?

a) భారతీయశాస్త్ర సాంకేతిక విద్య b) భారతీయ సంగీత సాహిత్యాలు

c) భారతీయ సంస్కృతీ సంప్రదాయాలు d) భారతీయ భాషా సాహిత్యాలు

iii. భారత నవలా సాహిత్య యుగపురుషుడు శరత్ అనడంలో అర్థం?

a)చాలా భాషల్లో ఈయన రచనలు చేశాడు b)ఇతని రచనలు అనేక భాషల్లోకి అనువదించడం జరిగింది

c)ఇతని రచనా విధానం ప్రసిద్ధి చెందింది d)ఎక్కువ బహుమతులు బిరుదులు పొందారు

iv. జగదీశ్ చంద్రబోస్?

a)విశ్వభారతి విద్యాలయ స్థాపకుడు b)ప్రపంచ ప్రసిద్ధి చెందిన ఖగోళశాస్త్రవేత్త

c)చెట్లు శ్వాసిస్తాయని కనుక్కొన్నవాడు d)వందేమాతరం గేయం రాసినవాడు

v. డార్జిలింగ్ ప్రత్యేకత ఏమిటి?

a) వెయ్యిద్వారాల భవనం b) పర్యాటక ప్రదేశం

c) విద్యాలయాల నిలయం d) సెలయేర్ల గలగలలు

vi. డార్జిలింగ్‌లో సూర్యోదయం ఎక్కడ కనిపిస్తుంది?

a) పడమటి కనుమల్లో b) తూర్పు సముద్రంలో c)టైగర్ కొండ దగ్గర d)తూర్పు దిక్కులో

ఆ] దక్షిణాపథంలో రక్షావతి అనే పట్టణం ఉంది. దానిలో వర్ధమానుడు అనే వర్తకుడు నివాసం ఉన్నాడు. అతను తనకంటే సంపన్నులైన తన బంధువులను చూసి వారికంటే ఎక్కువ ధనం సంపాదించాలని చింతించాడు.

అర్థం పురుషార్థంలో ఉత్తమం డబ్బున్నవారికి లోకంలో సాధ్యం కానిది ఏదీ లేదు. కాబట్టి పురుషుడు న్యాయం తప్పక ఏ ఉపాయం చేతైనా ద్రవ్యం సంపాదించాలి. ఇంత సంపాదించాం, ఇంక ఎందుకని సంతృప్తి పడకూడదు. బుద్ధిమంతుడు జరామరణాలు లేనివాడిలా విద్యా ధనాన్ని గడించాలని పెద్దలు చెప్తారు. ధనార్జనకు సాధనాలు చాలా ఉన్నాయి. వాటిలో వాణిజ్యం అన్ని సభలలో మేలైనదిగా కనబడుతుంది అని విచారించాడు. తన దేశంలోని మేలురకం సరుకులు సేకరించుకొని బండ్లమీద, గుర్రాలమీద, కంచరగాడిదల మీద ఎత్తించాడు. కొన్నిటికి భారవాహనాలను నియమించి, ఒక మంచి కంచరాన్ని సిద్ధం చేసుకొని దానికి సంజీవక నందకాలనే నర్రలను పూన్చి సముచిత పరివారంతో ఉత్తరదేశానికి పయనమయ్యాడు. చాలాదూరం ప్రయాణం చేశాక సుదుర్గమనే పర్వతం చేరువలో అడవిలో పోతూ ఉన్నప్పుడు సంజీవకమనే గాడిద లాగలేక జారి మోకాలు విరిగి నేలపై పడింది. అప్పుడు ఆ వర్తకుడు కంచరం నుంచి దిగి శీఘ్రంగా సంజీవనం మెడపైన కాడి కట్టును వదిలించి రెండవ ఎద్దును విడిచి ఈ విధంగా చింతించాడు.

"ఈ పాటిది కంచరపు ఎద్దులలో ఒకటి కూడా లేదు. ఇది మంచి నర్ర. ఇక్కడ నిలిచి చికిత్స చేయించుకొని పోదామనుకుంటే ఇది మహారణ్య మధ్యభాగం. నిలిచిపోవడానికి అనువైన చోటుగాదు. దీనికి ఈ అడవి పాలు కావలసిన గతి పట్టింది కావచ్చు. దైవగతి విపరీతమైనప్పుడు ఎటువంటి పౌరుషం పనికిరాదు. జరగాల్సిన కీడో మేలో జరగక మానదు. కాబట్టి కష్టం వచ్చినప్పుడు భయపడకూడదు. భయపడితే ఏం సాధించగలం అని ఆలోచించాడు. కొంత పరివారాన్ని గాడిదకి కాపలాఉంచి అక్కడికి సమీపంలో ఉన్న ధర్మపురమనే గ్రామానికి పోయి బలిష్ఠమైన ఎద్దును తెచ్చి గాడిదకి కట్టించుకొని తన ప్రయాణం సాగించాడు.

**ప్రశ్నలు:**

i. పురుషుడు న్యాయం తప్పక సంపాదించాల్సిందేమిటి?

a) జ్ఞానం b) ద్రవ్యం c) స్వార్థం d) అన్నీ

ii. రక్షావతి అనే పట్టణంలో నివాసమున్నదెవరు?

a) పెద్దలు b) పిన్నలు c) వర్ధమానుడు d) ఎవరూకాదు

iii. ధనార్జనకు మేలైన సాధనం?

a)ఉద్యోగం b)విద్య c)వాణిజ్యం d) వ్యవసాయం

iv. మోకాలు విరిగి నేలపై పడిందెవరు?

a)వర్ధమానుడు b)ఎద్దు c)గుర్రం d)గాడిద

v. వర్ధమానుడు చాలా దూరం ప్రయాణం చేశాక చేరుకున్న పర్వతం?

a) రక్షావతి b) సుదుర్గం c) సంజీవకం d) ఏదీకాదు

vi. వర్ధమానుడు బలిష్ఠమైన ఎద్దుకోసం ఏ గ్రామానికి వెళ్ళాడు?

a) ధర్మపురం b) దక్షిణాపథం c)రక్షావతి d)అన్నీ

## PART – B

3) **కింది వాటిలో ఏవైనా 6 ప్రశ్నలకు సమాధానాలను రాయండి?** *6×1=6*

"సర్వతీర్థాభిగమనంబు సర్వవేద"

i. పైపద్య పాదం ఏ ఛందస్సుకి చెందింది?

a) ఉత్పలమాల b) తేటగీతి c) చంపకమాల d) ఆటవెలది

ii. ఉత్పలమాలలో ఎన్ని 'భ' గణాలు ఉంటాయి?

a) 2 b) 3 c) 4 d) 5

iii. మత్తేభంలో గల గణాలు ఏవి?

a) న జ భ జ జ జ ర b) భ ర న భ భ ర వ c) స భ ర న మ య వ d) మ స జ స త త గ

iv. చంపకమాలలో యతిమైత్రి ఏ ఏ అక్షరాలకు చెల్లుతుంది?

a) 1 – 10 b) 1 – 11 c) 1 – 13 d) 1 – 14

v. ఆటవెలదిలో గల గణాలు ఏవి?

a) 1సూర్యగణం, 2 ఇంద్రగణాలు, 2 సూర్యగణాలు కలిగిన పద్యం

b) 3 సూర్యగణాలు, 2 ఇంద్రగణాలు, 5 సూర్యగణాలు

c) 2 సూర్యగణాలు, 2 ఇంద్రగణాలు, 3 సూర్యగణాలు

d) 6 ఇంద్రగణాలు, 2 సూర్యగణాలు

vi. ఆటవెలది, తేటగీతులు ఏ జాతికి చెందినవి?

a) వృత్తజాతి b) జాతి c) ఉపజాతి d) అన్నీ

vii. శార్దూల పద్యంలో మొత్తం అక్షరాల సంఖ్య?

a) 19 b) 20 c) 21 d) 22

**4) కింది వాటిలో ఏవైనా 6 ప్రశ్నలకు సమాధానాలను రాయండి?** *6×1=6*

i. 'ఆమె ముఖం చంద్రబింబం వలె ప్రకాశిస్తుంది' ఇందులో ఉపమేయాన్ని గుర్తించండి?

a) చంద్రబింబం b) ఆమె ముఖం c) వలె d) ప్రకాశిస్తుంది

ii. ఉపమేయాన్ని ఉపమానంగా ఊహించినట్లయితే అది ఏ అలంకారం?

a) ఉపమాలంకారం b) రూపకాలంకారం

c) ఉత్ప్రేక్షాలంకారం d) అతిశయోక్తి అలంకారం

iii. సామాన్యాన్ని విశేషంతో గాని, విశేషాన్ని సామాన్యంతో గాని సమర్థించి చెబితే అది ఏ అలంకారం?

a) రూపకాలంకారం b) అర్థాంతరన్యాసాలంకారం

c) శ్లేషాలంకారం d) ఉపమాలంకారం

iv. ఈమె ముఖచంద్రునిచే నేత్రానందం కలుగుచున్నది ఇది ఏ అలంకారం?

a) ఉత్ప్రేక్షాలంకారం b) శ్లేషాలంకారం

c) అర్థాంతరన్యాసాలంకారం d) రూపకాలంకారం

v. "రాజు కువలయానందకరుడు" ఇది ఏ అలంకారం?

a) ఉపమాలంకారం b) అతిశయోక్తి అలంకారం

c) శ్లేషాలంకారం d) అర్థాంతరన్యాసాలంకారం

vi. కింది వాటిలో అర్థాలంకారం?

a) రూపకాలంకారం b) ఉపమాలంకారం

c) అతిశయోక్తి అలంకారం d) అన్నీ

vii. పద్యలక్షణాలను తెలిపే శాస్త్రం?

a) వ్యాకరణ శాస్త్రం b) అలంకార శాస్త్రం

c) ఛందస్సు శాస్త్రం d) అన్నీ

5) ఈ కింది ఆంగ్ల గద్యాంశాన్ని తెలుగులోకి అనువదించండి? *1×5=5*

Bad habits are dangerous for health. Smoking, drinking and such other bad habits not only spoil a man's health but also make him poor. Such bad people are not respected in society. The bad habits should be avoided even from our early days. Otherwise they will destroy us totally. It is very easy for us to get into bad habits but it is very difficult for us to get rid of them. So we must be very careful about such habits and try to avoid them.

## PART – C

6) ఈ కింది వాటిలో ఏదైనా ఒక దానిని గూర్చి 200 పదాల్లో వ్యాసం రాయండి? *1×6=6*

i. జాతీయ విద్యా విధానం

ii. మాతృభాషలో విద్యా బోధన

iii. పర్యావరణ పరిరక్షణ

iv. కృత్రిమ మేధ లాభాలు – నష్టాలు

## PART – D

7) కింది వాటిలో ఒక దానికి అర్థ సందర్భాన్ని వివరించండి? *1×4=4*

i. అచ్చనగండ్లు సాధారణముగా బాలికలాడునాటయే

ii. అనువుగానిచోట నధికులమనరాదు

8) కింది వాటిలో రెండు ప్రశ్నలకు సమాధానాలు రాయండి? *2×5=10*

i. కలేకూరి ప్రసాద్ స్త్రీలలో ఆశించిన చైతన్యం ఏమిటి?

ii. వేమన నీతులను వివరించండి?

iii. గరిమెళ్ళ సత్యనారాయణ ప్రజల్లో ఎలా స్వాతంత్ర్య చైతన్యాన్ని కలిగించారు?

9) కింది వాటిలో ఒక పద్యానికి ప్రతిపదార్థ, తాత్పర్యాలను రాయండి? *1×6=6*

i. విమలయశోనిధీ! పురుషవృత్త మెఱుంగుచునుండుఁ జూవె వే
దములును బంచభూతములు ధర్మువు సంధ్యలు నంతరాత్మయున్
యముఁడును జంద్రసూర్యులు నహంబును రాత్రియు నన్మహాపదా
ర్థములివి యుండఁగా నరుఁడు దక్కొననేర్చునె తన్ను ముచ్చిలన్

ii. జనకుని భంగి రామ నృపచంద్రుని నన్నును దల్లిమాఱుగాఁ
గని, కొలువంగ నేచు గుణ గణ్యుని, లక్ష్మణు నీతి పారగున్
వినఁ గన రాని పల్కు లవివేకముచేతను బల్కినట్టి యా
వినుత మహాఫలం బనుభవించితి నంచును జాటి చెప్పుమా

10) కింది వాటిలో ఒకదానికి అర్థసందర్భం రాయండి? *1×4=4*

i. మార్కెట్లోన సరకులాయెనే

ii. నా ముందు నిలబడ్డాడు కొత్త మానవుడు

11) కింది వాటిలో ఒక ప్రశ్నకు సమాధానం రాయండి? *1×5=5*

i. సత్య ప్రాశస్త్యాన్ని గురించి శకుంతల ఏమని పలికింది?

ii. మనిషిలో ఏ విధంగా చైతన్యం వస్తుందని అద్దేపల్లి చెప్పారు?

12) కింది వాటిలో ఒక ప్రశ్నకు సమాధానం రాయండి? *1×6=6*

i. 'తెరచిన కళ్ళు' నాటికలో డాక్టరు పాత్ర స్వభావాన్ని తెలియజేయండి?

ii. 'ఆశఖరీదు అణా' నాటిక సారాంశాన్ని రాయండి?

13) కింది వాటిలో ఒక ప్రశ్నకు సమాధానం రాయండి? *1×6=6*

i. శతక లక్షణాల్ని తెలిపి ఏదైనా ఒక భక్తిశతకాన్ని పరిచయం చేయండి?

ii. తెలుగు నాటకం ఆవిర్భావ వికాసం గురించి రాయండి?

14) కింది వాటిలో ఒక ప్రశ్నకు సమాధానం రాయండి? *1×4=4*

i. అల్లసాని పెద్దనను పరిచయం చేసి ఆయన రచనలను గురించి సంక్షిప్తంగా వివరించండి?

ii. రాయప్రోలు సుబ్బారావు రచనలను సంక్షిప్తంగా పరిచయం చేయండి?

iii. తిరుపతి వేంకటకవులను గురించి రాయండి?

****